కదలివచ్చారు.. కదం తొక్కారు

అన్నమయ్య జిల్లా కేంద్రంలో నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర దిగ్విజయమైంది. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిర్వహించిన కార్యక్రమానికి రాయచోటి నియోజకవర్గ ప్రజలు జననీరాజనాలు పలికారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి వైఎస్సార్‌సీపీ ప్రజాప్రతినిధులు, నాయకులు, అభిమానులు, ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. పట్టణంలోని ప్రధాన కూడలి జన ఉప్పెనను తలపించింది. జై జగన్, జై శ్రీకాంత్‌రెడ్డి నినాదాలతో సభా ప్రాంగణం హోరెత్తింది. నాయకుల ప్రసంగాలకు ప్రజల నుంచి విశేష స్పందన కనిపించింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాభివృద్ధి పాలన పట్ల తమ సమ్మతి తెలియజేశారు. అంతకుముందు పట్టణంలో జరిగిన బైక్ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, బాణసంచా పేలుళ్లతో రాయచోటిలో జాతర వాతావరణం కనిపించింది. బస్సు యాత్రను అఖండ విజయం చేసినందుకు ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

– సాక్షి, నెట్‌వర్క్


పార్టీ నేతలు, కార్యకర్తల మోటారు బైక్ ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి


ర్యాలీలో లంబాడీ మహిళల నృత్యం


బస్సు యాత్రలో కళాకారుల నృత్యాలు


చెట్లెక్కి నాయకుల ప్రసంగాలు వింటున్న ప్రజలు

అర్హులకు పథకాలు అందాలి

వీరబల్లె (రాయచోటి టౌన్) : అర్హులందరికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందాలని ఎంపీడీఓ మల్లీశ్వరి గ్రామస్థాయిలో పనిచేస్తున్న అన్నీ శాఖల అధికారులకు సూచించారు. గురువారం మండల పరిధిలోని పెదవీడు గ్రామంలో వీక్షిత్ భారత్ యాత్రను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 17 రకాల పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ నాగిరెడ్డి, సొసైటీ అధ్యక్షులు అమర్నాథరెడ్డి, సంగం వారిపల్లె సర్పంచ్ స్వామి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సరస్వతమ్మలు పాల్గొన్నారు.

ఎస్ఎస్ఏ ఉద్యోగుల వంటావార్పు

రాయచోటి అర్బన్ : తమ సమస్యలను పరిష్కరించాలటూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు చేస్తున్న నిరవధిక సమ్మె గురువారం 9వ రోజు కూడా కొనసాగింది. సమ్మెలో భాగంగా వారు శిబిరం వద్ద వంటావార్పు నిర్వహించి రోడ్డుపైనే భోజనం చేసి నిరసన వ్యక్తం చేశారు. వారు మాట్లాడుతూ ఎస్ఎస్ఏ ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేయాలన్నారు. రిటైర్‌మెంట్ బెనిఫిట్‌తో కూడిన గ్రాట్యుటీ, ఉద్యోగభద్రతను కల్పించాలన్నారు. పదవీవిరమణ వయస్సును పెంచాలన్నారు. కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఉద్యోగులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

విజయవంతం చేయండి

రైల్వేకోడూరు అర్బన్ : 2024, జనవరి 2వ తేదీన జరిగే రూ. 3 వేలు పింఛన్ల పంపిణీని విజయవంతం చేయాలని గురువారం ఎంపీడీఓ జాషువా తెలిపారు. మండల ప్రాంగణంలోని కార్యాలయ సభా భవనంలో జరిగే రూ.2750 నుంచి రూ.3 వేలకు పెంచి ఇచ్చే పింఛన్ల పంపిణీని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అలాగే ముఖ్య అతిథులుగా ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు, ప్రముఖులు హాజరుకానున్నారని వారు పేర్కొన్నారు.

రాయితీపై ఎరువులివ్వాలి

చిట్వేలి : ఎరువులు, పురుగుమందులు, వ్యవసాయ పనిముట్లపై రైతులకు 90 శాతం రాయితీ ఇవ్వాలని రాష్ట్ర రైతు సంఘం నాయకుడు మలిశెట్టి జతిన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వెంకట్రాజుపల్లిలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల వచ్చిన తుపాను వలన సాగు చేసిన పంటలు పూర్తిగా నష్టపోయి అప్పుల ఊబిలో పడిపోయారన్నారు. ప్రభుత్వం రైతుల కష్టాలను గుర్తించి చేయూతనిచ్చి రైతులను ఆదుకోవాలని జతిన్ కోరారు. కార్యక్రమంలో రైతు నాయకులు మలిశెట్టి రాహుల్, వెంకటయ్య, చెంగయ్య, నారాయణ, సుబ్బరాయుడు, మణి, ఈశ్వరయ్య, రెడ్డిబాబు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు దుప్పట్ల పంపిణీ

పుల్లంపేట : మండల పరిధిలోని అప్పయ్యరాజుపేట గ్రామ పంచాయతీలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, ఆయన కుమారుడు రిజ్వాన్‌లు గురువారం 150 మంది పేదలకు ఉచితంగా దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముత్తయ్య, అప్పయ్యరాజుపేట గ్రామ ప్రజలు, వలంటీర్లు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ


ఆపస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డీఈఓ

రాయచోటి టౌన్ : అన్నమయ్య జిల్లా కేంద్రంలోని రాయచోటిలో ఏపీయూఎస్ (ఆపస్) క్యాలెండర్‌ను డీఈఓ శ్రీరాం పురుషోత్తం ఆవిష్కరించారు. గురువారం డీఈఓ కార్యాలయంలో ఆపస్ నాయకులతో కలసి విడుదల చేశారు. అనంతరం ఆపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాగేశ్వరావు మాట్లాడుతూ తమ సంఘం ఉపాధ్యాయల సమస్యలపై అలుపెరగని పోరాటం సాగిస్తోందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎం.నరసింహులు, రాష్ట్ర కార్యదర్శి టి.మధుమతి, జిల్లా కార్యదర్శులు టి.శ్రీనివాసులు, బాలాజీ, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయుల రెడ్డి, కవిత, జిల్లా మహిళా కన్వీనర్ సుశీల, నాయకులు రెడ్డిప్రసాద్, రాజ, మధుసూధన్, తదితరులు పాల్గొన్నారు.

హెల్మెట్ ధరించండి

రామాపురం : ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ ధరించి తమ విలువైన ప్రాణాలను నిలుపుకోవాలని లక్కిరెడ్డిపల్లె సీఐ జీవన్ గంగనాథబాబు పేర్కొన్నారు. గురువారం మండలంలోని బండపల్లె టోల్‌ప్లాజా సమీపంలో వాహనాల తనిఖీలో భాగంగా ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ ఇచ్చారు. మాట్లాడుతూ ఇటీవల కాలంలో వాహనాల రద్దీ ఎక్కువగా ఉండడంతో ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఎక్కువ ప్రమాదాలలో స్కూటరిస్టులే ప్రాణాలు వదిలిన సంఘటనలు ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో మండల ఎస్ఐ కొండారెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


ఏఐటీఎస్‌లో వీక్షిత్ భారత్

రాజంపేట : నేటి పౌరుల చేతుల్లోనే రేపటి భారత్ భవిష్యత్తు ఉందని ఏఐటీఎస్ వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి అన్నారు. గురువారం ఏఐటీఎస్‌లో వీక్షిత్ భారత్ – 2047 కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నారాయణ, హెచ్‌అండ్ఎస్ హెచ్ఓడీ బి.నాగేంద్రప్రసాద్, టచ్‌స్టోన్ ఇన్‌చార్జి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు నిర్వహించిన వక్తృత్వ పోటీలలో విజేతలుగా జాహ్నవి, శ్రావణి, నేహారెడ్డిలు నిలిచారు. వీరికి ప్రశంసాపత్రాలను అందజేశారు.

వైద్యానికి ఆర్థికసాయం

ఓబులవారిపల్లె : మండల పరిధిలోని వైకోట గ్రామానికి చెందిన షేక్ అహ్మద్, ఆయేషా దంపతుల కుమారుడు కిడ్నీ శస్త్ర చికిత్స కోసం ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ ద్వారా ముక్కా సాయివికాస్ రెడ్డి రూ. 25 వేలు ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఏ.శ్రీధర్, సీనియర్ నాయకులు బి.వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ


చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే మేడా

రాజంపేట : రాజంపేటలోని మేడా భవన్‌లో గురువారం పలువురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి పంపిణీ చేశారు. చెక్కులు అందుకున్న వారిలో శివకుమారికి రూ.50వేలు, సుధాకర్‌రెడ్డికి రూ.3.5లక్షలు, భోగా మౌనికకు రూ.లక్ష, ఒంటిమిట్ట అయ్యవారమ్మ రూ.30వేలు ఉన్నారు. కార్యక్రమంలో పట్టణ వైఎస్సార్‌సీపీ కన్వీనరు కృష్ణారావు, నాయకులు జీవీ సుబ్బారెడ్డి, సర్పంచ్ మైనుద్దీన్, సింగల్‌విండో అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, భానుప్రకాశ్‌రెడ్డి, రెహమాన్‌ఖాన్, దేవిశెట్టి ఓబయ్య, గుగ్గిళ్ల ప్రసాద్‌లు పాల్గొన్నారు.

పండుగకు ముందే నిత్యావసరాల పంపిణీ

అధికారులకు దిశానిర్దేశం చేసిన రాయచోటి ఆర్డీఓ రంగస్వామి


పౌరసరఫరాల గోదామును తనిఖీ చేస్తున్న ఆర్డీఓ రంగస్వామి

లక్కిరెడ్డిపల్లె : లక్కిరెడ్డిపల్లె పౌర సరఫరాల గోదామును ఆర్డీఓ రంగస్వామి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరిశీలించి స్టాక్ వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ముందే నిత్యావసర సరుకులు పంపిణీ చేయాలన్నారు. గోదాంను పూర్తిస్థాయిలో తనిఖీ చేశారు. ఏయే వస్తువులు, ఏయే సమయంలో పంపిణీ చేశారని పూర్తిస్థాయిలో వివరాలు అడిగి తెలుసుకున్నారు. లక్కిరెడ్డిపల్లి, రామాపురం, గాలివీడు మండలాల నిత్యావసర సరుకులు, బియ్యం, పంచదార, కందిబేడలు అంగన్‌వాడీ సెంటర్లకు చెందిన పామూయిల్, పౌష్టికాహార కిట్లు అందుబాటులో ఉన్నాయని డీటీ తెలిపారు. గోదాంలో మొత్తం బియ్యం 290046 మెట్రిక్ టన్నులు, పంచదార 31500 మెట్రిక్ టన్నులు, కందిపప్పు 3405 మెట్రిక్ టన్నులు, గోధుమ పిండి 36670 మెట్రిక్ టన్నుల నిల్వలు ఉన్నాయని, మూడు మండలాల రేషన్ షాపులకు పంపిణీ చేయాలని ఆర్డీఓ డీటీకు సూచించారు. సంక్రాంతి పండుగకు లబ్ధిదారు ఎటువంటి ఇబ్బంది లేకుండా నిత్యావసర సరుకులు అందజేయాలన్నారు. ఈనెల 31వతేదీలోగా రేషన్ షాపు సరుకులు అందించాలని తహసీల్దార్ ఉదయ్ శంకర్ రాజు, డీటీ మల్లికార్జునకు సూచించారు.

మూఢ నమ్మకాలను విడనాడాలి

విద్యార్థులు శాస్త్రీయత, అశాస్త్రీయత మధ్య ఉన్న వ్యత్యాసాలను తెలుసుకోవాలి – జేవీవీ


మ్యాజిక్ చేసి చూపిస్తున్న సమీర్‌బాషా

సిద్దవటం : ప్రతి ఒక్కరూ మూఢ నమ్మకాలను విడనాడాలని జన విజ్ఞాన వేదిక జిల్లా కోశాధికారి సమీర్ బాషా తెలిపారు. సిద్దవటం మండలంలోని ఏపీఎస్పీ 11వ బెటాలియన్‌లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జాతీయ శాస్త్రీయ దృక్పథంపై జనవిజ్ఞాన వేదిక వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి బాల బయన్న హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తప్పక సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలన్నారు. మూఢ విశ్వాసాలను విడనాడాలన్నారు. శాస్త్రీయత, అశాస్త్రీయత మధ్య ఉన్న వ్యత్యాసాలను తెలుసుకోవాలన్నారు. అనంతరం జనవిజ్ఞాన కోశాధికారి సమీర్‌బాషా అశాస్త్రీయమైన భావజాలం వలన భవిష్యత్తులో పొంచిఉన్న ప్రమాదాలను తెలియజేశారు. అనంతరం వారు నోటిలో నుంచి శివలింగాలు తీయడం, చేతిలో నుంచి విభూదిని తీయడం, గాలిలో మంటలను సృష్టించడం లాంటి మ్యాజిక్‌లు చేసి, విద్యార్థులను అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామసుబ్బారెడ్డి, సుదర్శన్‌రావు, రమణయ్య, పోతులూరయ్య, నరసింహులు, చంద్రశేఖర్, సుజాత, విద్యార్థులు పాల్గొన్నారు.

సాధికార యాత్రకు తరలిన శ్రేణులు


చిన్నమండెం: ర్యాలీగా వస్తున్న కార్యకర్తలు


లక్కిరెడ్డిపల్లె నుంచి యాత్రకు తరలివెళ్తున్న నేతలు

చిన్నమండెం : రాయచోటి పట్టణంలో జరిగిన వైఎస్ఆర్‌సీపీ సామాజిక సాధికార బస్సుయాత్రకు జెడ్పీ మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా పెద్ద ఎత్తున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు తరలి వెళ్లాయి. ఈ సందర్భంగా చిన్నమండెం మండల కేంద్రం నుంచి వాహనాలలో ర్యాలీగా సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున బయలుదేరారు.

లక్కిరెడ్డిపల్లి : రాయచోటి ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం రాయచోటిలో జరిగిన బీసీ సామాజిక సాధికార యాత్రకు ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, జెడ్పీటీసీ రమాదేవి, మాజీ ఎంపీపీ రెడ్డయ్య, కో–ఆప్షన్ సభ్యులు సయ్యద్ అమీర్, మండల ఉపాధ్యక్షుడు సమరసింహారెడ్డి, వైఎస్సార్‌సీపీ యువ నాయకులు గజేంద్రరెడ్డిల ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలు, ప్రజలు మహిళలు పెద్దఎత్తున తరలివెళ్లారు. మండలం నుంచి వెళ్లిన వారికి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో భోజన వసతి కల్పించారు. అనంతరం యాత్రకు మాసాపేట నుంచి భారీ ర్యాలీగా జై జగన్, జై శ్రీకాంత్ రెడ్డి అంటూ నినదిస్తూ సభాస్థలికి చేరుకున్నారు. రాయచోటి బంగ్లా వద్ద జరిగిన బీసీ సామాజిక సాధికార యాత్రకు అశేషజనం రావడంతో కార్యకర్తలలో నూతన ఉత్సాహం నెలకొంది.

సంబేపల్లె : అన్నమయ్య జిల్లా అధ్యక్షులు, రాయచోటిలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన సామాజిక సాధికారిక బస్సు యాత్రకు సంబేపల్లె మండలం నుంచి భారీగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. మండలం నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు సభలో పెద్దఎత్తున పాల్గొనడం విశేషం.

గాలివీడు : మండలం నుంచి గురువారం రాయచోటి పట్టణంలోని బంగ్లా వద్ద జరిగిన బీసీ సామాజిక సాధికార బస్సు యాత్రకు సుమారు 200ల వాహనాలలో వైఎస్సార్‌సీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలివెళ్లారు.

రామాపురం : రాయచోటి పట్టణంలోని బంగ్లా సమీపంలో ఏర్పాటు చేసిన బీసీ సామాజిక సాధికార బస్సు యాత్రకు గురువారం మండలం నుండి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యతో తరలివెళ్లినట్లు జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి జాకీర్ హుస్సేన్ తెలిపారు. బస్సు యాత్రకు అపూర్వ స్పందన లభించిందని, యాత్రను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలను తెలియజేశారు.

క్షేత్రస్థాయి పరిశీలనతో మెరుగైన అవగాహన

సిద్దవటం : మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలకు చెందిన సెకండ్ ఇయర్ విద్యార్థినులకు వృక్ష శాస్త్రంపై క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించినట్లు వృక్షశాస్త్రం అధ్యాపకుడు డాక్టర్ హరికొండయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ తమ కళాశాలకు చెందిన విద్యార్థినీలను క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సిద్దవటం పరిసర ప్రాంతాల్లోని వ్యవసాయ పొలాలు, మట్టిరాజుల కోట వంటి ప్రదేశాల్లో పర్యటించి అక్కడ పెరిగే వివిధ రకాల ఆయుర్వేద మొక్కలను పరిశీలించామన్నారు. విద్యార్థినులు ప్రాక్టికల్స్ పరీక్షల నిమిత్తం కొన్ని ఔషధ మొక్కలు, కొమ్మలను హెర్బేరియం కోసం సేకరించారన్నారు. విద్యార్థులతో పాటు అధ్యాపకులు, సిబ్బంది ఉన్నారు.

సాయినాథునికి పూజలు

రైల్వేకోడూరు అర్బన్ : పట్టణంలోని సాయిబాబా ఆలయంలో గురువారం ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం అర్చకులు సతీష్ శర్మ ఆధ్వర్యంలో స్వాములవారిని ప్రత్యేకంగా అలంకరించి పూజలు జరిపారు. మధ్యాహ్నం భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సాయంత్రం సాయినాథునికి వైభవంగా పల్లకీ సేవ నిర్వహించారు. రాత్రి ఊంజల్ సేవలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

క్రీడాకారుల భవిష్యత్తుకు భరోసా

- ఆడుదాం ఆంధ్రతో ప్రతిభకు గుర్తింపు
- క్రీడాకారులను పరిచయం చేసుకున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి


వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీఓ


ఒంటిమిట్ట: క్రికెట్ ఆడుతున్న ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి

ఒంటిమిట్ట : కనుమరుగు అవుతున్న ప్రతిభ గల క్రీడాకారులను వెలికితీసేందుకే ×ఆడుదాం ఆంధ్ర× కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని రాజంపేట ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఒంటిమిట్టలోని జెడ్పీహెచ్ఎస్‌లో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా ఆయనకు మండల నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన క్రికెట్ ఆటకు సిద్ధంగా ఉన్న క్రీడాకారులను పరిచయం చేసుకుని ఇరు జట్ల నాయకులతో కలిసి ఆయన టాస్ వేశారు. కాసేపు బ్యాట్ పట్టి క్రికెట్ ఆడారు. అనంతరం ఎమ్మెల్యే మేడా మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రవ్యాప్తంగా మెరుగైన క్రీడాకారులను గుర్తించేందుకు ఇలాంటి ఆడుదాం ఆంధ్ర ద్వారా క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఇలా ఏ ప్రభుత్వం చేయలేదని, అది ఒక్క మన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మాత్రమే సాధ్యమైందని తెలిపారు. ఈ క్రీడలతో నైపుణ్యం కలిగిన క్రీడాకారులను గుర్తించడమే కాక వారి భవిష్యత్తుకు భరోసా లాగా ఉంటుందని తెలిపారు. మరుగున పడిన క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికి తీసి, మన దేశానికి ఉపయోగపడేలా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీర్చుదిద్దుతున్నారన్నారు. యువత కోసం ఇంత చేస్తున్న ముఖ్యమంత్రి ఈ రాష్ట్ర ప్రజలు వచ్చే ఎన్నికల్లో అత్యధిక సీట్లను గెలిపించి, మళ్లీ ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల వైస్ ఎంపీపీ గెడ్డం జనార్దన్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల శాఖ కార్పొరేషన్ డైరెక్టర్ ఆకేపాటి వేణుగోపాల్‌రెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గజ్జల శ్రీనివాసులరెడ్డి, జేసీఎస్ కన్వీనర్ దునూత్నల రఘురాంరెడ్డి, ఈఓపీఆర్‌డీ రంగయ్య, కార్యదర్శి వెంకటరమణరెడ్డి, ఎంపీడీఓ రెడ్డయ్య, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

సిద్దవటంలో..

సిద్దవటం : క్రీడల్లో ఆణిముత్యాలను వెలికి తీసేందుకే రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని బొగ్గిడివారిపల్లి ఉప సర్పంచ్ జి.ఎల్లారెడ్డి తెలిపారు. మండలంలోని బొగ్గిడివారిపల్లి గ్రామ సచివాలయం పరిధిలో గురువారం ఆడుదాం ఆంధ్రా క్రీడల్లో భాగంగా క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మొదట వడ్డివారిపల్లి, బొగ్గిడివారిపల్లి క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతిభ కలిగిన క్రీడాకారులను వెలికితీయడానికి ఇటువంటి కార్యక్రమాలు


సిద్దవటం: క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఉప సర్పంచ్ ఎల్లారెడ్డి

పెట్టడం వల్ల విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయికి వెళ్లడానికి గొప్ప అవకాశమని ఆయన అన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సుజాత, లక్ష్మీనరసయ్య, సుధాకర్, సచివాలయ సిబ్బంది, గ్రామ వలంటీర్లు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభించిన ఎంపీడీఓ వరప్రసాద్

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండల కేంద్రమైన పెనగలూరులో ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా హైస్కూల్ గ్రౌండ్‌లో ఎంపీడీఓ వరప్రసాద్ క్రికెట్, వాలీబాల్ ఆటల పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఈ ఆటల పోటీలలో పాల్గొని తమ ప్రతిభను చాటి మంచి ప్లేయర్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ బాలాకుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

అండగా ఉంటాం


వెంకటసుబ్బయ్య చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు

పుల్లంపేట : రంగంపల్లి పంచాయతీలోని వడ్డిపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ కార్యకర్త వెంకటసుబ్బయ్య కుటుంబానికి పార్టీ అన్ని విధాల తమవంతు సహకారం అందిస్తుందని రైల్వేకోడూరు శాసనసభ్యులు, ప్రభుత్వవిప్ కొరముట్ల శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన వెంకటసుబ్బయ్య కుటుంబాన్ని గురువారం పరామర్శించి, మృతుని చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో జేసీఎస్ మండల కన్వీనర్ హరినాథ్‌రెడ్డి, ఎంపీటీసీ బండారు మల్లి, యానాదయ్య, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా వాహనాల తనిఖీ

రాజంపేట : రాజంపేట – నెల్లూరు రహదారిలో గురువారం రవాణా, ఆర్టీసీ శాఖలు సంయుక్తంగా వాహనాలను తనిఖీ చేశారు. 50కి పైగా వాహనాలను తనిఖీలు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న వాహనాల నుంచి రూ.48వేలు జరిమానాల రూపంలో వసూలు చేశారు. నాలుగు వాహనాలను సీజ్ చేశారు. ఎంవీఐ బి.వినోద్‌కుమార్, ఆర్టీసీ డీఎం రమణయ్య పర్యవేక్షణలో తనిఖీలు కొనసాగాయి. అలాగే చిట్వేలి – రైల్వేకోడూరు రహదారిలో వాహనాల తనిఖీలు చేశారు. వాహనదారులు నిబంధనలు పాటించకుంటే కఠినంగా వ్యవహరిస్తామని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని తెలిపారు.

గుర్తింపు కార్డులు పంపిణీ

పుల్లంపేట : పుల్లంపేటలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో గురువారం నాయకులు డాక్టర్ ముద్దా రామసుబ్బారెడ్డి, సుదర్శన్ రెడ్డిలు సోషల్ మీడియా కన్వీనర్లు, కో–కన్వీనర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేశారు. ఇటీవల జరిగిన జగనన్న జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్సార్ సీపీ సోషల్ మీడియా కన్వీనర్లు, కో–కన్వీనర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయడం జరిగిందని, ఇందులో భాగంగా పుల్లంపేటలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు.

కార్మికులకు పెండింగ్ జీతాలు చెల్లించండి

రాయచోటి అర్బన్ : గ్రామ పంచాయతీ కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు, ఎస్ఎంఆర్ సిబ్బందికి పెండింగ్ జీతాలను వెంటనే చెల్లించాలని గ్రామ పంచాయతీ కార్మికుల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.సురేంద్రబాబు డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నాను నిర్వహించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని డీఆర్‌ఓకు అందజేశారు. సురేంద్రబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ కార్మికులు పోరాడి సాధించుకున్న 57, 132, 680 జీఓలను అమలు చేయాలన్నారు. స్వచ్ఛ భారత్ కార్మికులకు కూడా పీఎఫ్, ఈఎస్ఐలు అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి రూ.10వేలు వేతనంగా ఇవ్వాలని కోరారు. 6 నెలల నుంచి 18 నెలల వరకు ఉన్న బకాయిలను వెంటనే అందజేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు జిల్లా అధ్యక్షుడు శేఖర్‌నాయక్, గోపాల్, ప్రమీల, శ్యామల, శంకర్, రెడ్డెయ్య, నాగమ్మ, ఆనంద్, కొండయ్య, రామాంజులు, నాగరాజ, సాయి, ఈశ్వరి, ఓబులేశు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు


ఆక్రమణ స్థలాలను పరిశీలిస్తున్న ఆర్ఐ బాలాజీ

గాలివీడు : ప్రభుత్వ భూములను ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ బాలాజీ హెచ్చరించారు. గురువారం మండల కేంద్రంలోని బుట్టిగారిపల్లె, నల్లగుట్టలో ఆక్రమిత ప్రభుత్వ భూములను ఆయన పరిశీలించారు. మాట్లాడుతూ సర్వేనెంబరు 1547–ఏలో ఉన్న ప్రభుత్వ భూమిని స్థానికంగా రాళ్లు కొట్టే మేస్త్రీ ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నట్టు స్థానికులు ఫిర్యాదు చేశారన్నారు. ఈ మేరకు మండల తహసీల్దార్ ఆదేశాలతో ఆక్రమిత భూములను పరిశీలించామన్నారు. అక్రమ నిర్మాణాలను త్వరలో తొలగించి హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఆక్రమణలకు పాల్పడితే ఎంతటి వారినైన ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. ఆయన వెంట స్థానిక వీఆర్‌ఓ, వీఆర్ఏలు పాల్గొన్నారు.

క్లస్టర్ వారీగా బియ్యం పంపిణీ


మాట్లాడుతున్న తహసీల్దార్ శ్రీధర్ రావు

పెనగలూరు (ఓబులవారిపల్లె) : మండలంలో జనవరి నెల ఒకటో తేదీ నుంచి వలంటీర్ల ద్వారా బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని తహసీల్దార్ శ్రీధర్ రావు అన్నారు. గురువారం ఎంపీడీఓ కార్యాలయంలో వలంటీర్లు, వీఆర్‌ఓలకు సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల నుంచి ఒక్కొక్క వలంటీర్ క్లస్టర్‌ను ఐదు విభాగాలుగా చేసి బియ్యం సరఫరా చేస్తామన్నారు. ఆ క్లస్టర్ పరిధిలో కుటుంబాలకు బియ్యం పంపిణీ పూర్తయ్యే వరకు వలంటీర్ అక్కడే ఉండాలన్నారు. అందుకోసం ప్రభుత్వం ప్రతి వలంటీర్‌కు రూ. 750లు అదనంగా ఇస్తుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీఓ వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నివాళి

రామాపురం : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ప్రొటెక్షన్ వాచర్ గోపాల్ మృతదేహాన్ని గురువారం ఫారెస్టు అధికారులు కడప డీఎఫ్‌ఓ వివేక్, అన్నమయ్య జిల్లా ఇన్‌చార్జ్ డీఎఫ్‌ఓ నాగమునేశ్వరి, రాయచోటి రేంజ్ అధికారి స్ఫూర్తిలు నివాళులర్పించారు. బుధవారం రాత్రి విధులు ముగించుకొని ఇంటికి వెళ్తుండగా మార్గమధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గోపాల్ మృతిచెందిన విషయం తెలిసిందే. అనంతరం కుటుంబ సభ్యులకు తక్షణ సహాయార్థం రూ.50వేలు అందించారు.